క్లుప్తంగా

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన



పనులను ప్రారంభిస్తున్న జీవీఆర్

మానకొండూర్‌రూరల్ : మండలంలోని జగ్గయ్యపల్లిలో రూ.20 లక్షలతో చేపట్టనున్న సీసీరోడ్డు పనులకు సోమవారం సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ పార్టీ కృషిచేస్తుందన్నారు. గ్రామాగ్రామానా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శేఖర్, సర్పంచ్ దీప, ఉపసర్పంచ్ సంపత్ రెడ్డి, ధర్మేందర్, నాయకులు జగన్ గౌడ్, నెల్లి మురళి, శంకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

చొప్పదండి: పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల విద్యాలయంలో ఐదో తరగతిలో ప్రవేశానికి అర్హులైన బాలికలు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ స్వాతి కోరారు. 2023- 24 విద్యా సంవత్సరంలో ఇంగ్లిష్ మీడియంలో అయిదో తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 23న ఉదయం 11 గంటలకు జరుగుతుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కంటివెలుగు ప్రారంభం



శిబిరాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

ఇల్లందకుంట: మండలంలోని రాచపల్లిలో సర్పంచ్ భూస ఆదిలక్ష్మి కంటివెలుగు కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. మెడికల్ ఆఫీసర్ నాగలక్ష్మి ఆధ్వర్యంలో వైద్యులు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సతీశ్, వార్డు సభ్యులు, కో ఆప్షన్ సభ్యుడు లాల్, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ యాదవ్, చక్రపాణి, బీరయ్య, నగేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే సంక్షేమం



మాట్లాడుతున్న భాస్కరాచారి

శంకరపట్నం: కేంద్రం నిధులతోనే గ్రామాల్లో సంక్షేమ పథకాలు అందుతున్నాయని బీజేపీ జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి అన్నారు. మండలంలోని ఆర్కండ్ల గ్రామంలో సోమవారం బీజేపీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ జరిగింది. ప్రభుత్వం నిధులు ఇవ్వకుండా గ్రామపంచాయితీలను నిర్వీర్యం చేస్తుందన్నారు. సమావేశంలో మండల అధ్యక్షుడు అనిల్, జిల్లా అధికార ప్రతినిధి సమ్మిరెడ్డి, జైపాల్, నరేందర్, సాగర్, శ్రీకాంత్ ,శ్రీనివాస్, పర్శరాములు పాల్గొన్నారు.

నారాయణపూర్ చెరువును నింపాలి



నిరసన తెలుపుతున్న శేఖర్

గంగాధర : ఎల్లంపల్లి నీటితో నారాయణపూర్ చెరువును నింపి పంటలు ఎండిపోకుండా ఆదుకోవాలని యువజన కాంగ్రెస్ పార్లమెంటరీ మాజీ అధ్యక్షుడు నాగిశేఖర్ డిమాండ్ చేశారు. మండలంలోని నారాయణపూర్ చెరువును సోమవారం సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు ప్రభుత్వంగా చెప్పుకునే ముఖ్యమంత్రి కేసీఆర్ పట్టించుకోవడం లేదన్నారు. చర్లపల్లి, మంగపేట, నారాయణపూర్ గ్రామాలను ముంపు గ్రామాలుగా ప్రకటించాలని, ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.60 వేల నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. ఇక్కడ నాయకులు పంజాల సురేశ్, సుంకె లక్ష్మణ్, తోడేటి చంద్రయ్య, నర్సయ్య, మహిపాల్, సాయిగౌడ్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

రూ.16.34 కోట్లతో మున్సిపల్ బడ్జెట్

- అంచనా వ్యయాన్ని ఆమోదించిన కౌన్సిల్ సభ్యులు



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్

హుజూరాబాద్ : హుజూరాబాద్ మున్సిపల్ బడ్జెట్ సమావేశం చైర్‌పర్సన్ గందె రాధిక అధ్యక్షతన సోమవారం జరిగింది. 2023–24 ఆర్థిక సంవత్సరానికి అంచనా బడ్జెట్‌ను రూ.16కోట్ల 34 లక్షల 2వేలతో ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఆమోదించారు. ఆస్తి పన్నులు రూ.2 కోట్ల 32లక్షలు, షాపింగ్ కిరాయిలు, ఇతర రెవెన్యూ ఫీజులు ద్వారా రూ.79 లక్షల 42 వేలు, భవన నిర్మాణ అనుమతులు రూ. 2 కోట్ల 32 లక్షలు, ట్రేడ్ లైసెన్స్ అండ్ జరిమానాల ద్వారా రూ. 26 లక్షల 50వేలు, నల్లా పన్నులు, ఇతరత్రా రూ. 1కోట్ల 7లక్షల 10వేలు, అభివృద్ధి పనులకు రూ.కోటి, అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వ గ్రాంట్లు రూ. 8కోట్ల 57 లక్షలు వస్తాయని అంచనా వేశారు. అంచనా వ్యయ వివరాలను ఆమోదించారు. ఇందులో రూ.3 కోట్ల 42లక్షలు సిబ్బంది నెలవారీ వేతనాలకు, పారిశుద్ధ్య నిర్వహణకు రూ. 72 లక్షల 95 వేలు, విద్యుత్ బిల్లు చెల్లింపులకు రూ. 64 లక్షలు 70వేలు, నీటి సరఫరా నిర్వహణకు రూ.21 లక్షల 60 వేలు, పండుగలు, కార్యాలయ నిర్వహణకు రూ.56లక్షల 6వేలు, టౌన్ ప్లానింగ్ నిర్వహణకు రూ.90వేలు, హరితహారం నిర్వహణకు రూ. కోటి 45వేలు, విలీన గ్రామాల అభివృద్ధి పనులు కోసం రూ.43 లక్షల 22 వేలు, వార్డుల వారీగా అభివృద్ధి పనులకు రూ.6లక్షల 36 వేలు, అభివృద్ధి పనుల కోసం డిపాజిట్ల ఖర్చులు రూ. కోటి, అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వ గ్రాంటులు రూ.8కోట్ల 24 లక్షల 25 వేలు చొప్పున మొత్తం రూ.16 కోట్ల 32 లక్షల 49 వేలు కేటాయించగా మిగులు అంచనా బడ్జెట్ రూ.లక్షా 53 వేలు చూపించారు. అనంతరం పలువురు కౌన్సిలర్లు, విలేకరులతో మాట్లాడుతూ .. ప్రజల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని 2023 – 24 బడ్జెట్‌ను ఆమోదించామని తెలిపారు. కలెక్టర్ వెంటనే తాము ఇచ్చిన అవిశ్వాసాన్ని ఆమోదించి నూతన చైర్‌పర్సన్‌ను ఎన్నుకునే అవకాశం కల్పించాలని వారు కోరారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, హుజూరాబాద్ ఆర్డీవో హరిసింగ్, మున్సిపల్ వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల, కమిషనర్ సమ్మయ్య, మున్సిపల్ డిప్యూటీ ఈఈ ప్రభాకర్, కార్యాలయ మేనేజర్‌రాం మోహన్‌రాయ్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజినీర్ సాంబరాజు, టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ అంచనా బడ్జెట్ రూ. 2.36 కోట్లు..

చొప్పదండి : చొప్పదండి మున్సిపల్ వార్షిక బడ్జెట్ సమావేశాన్ని రూ. 2.36 కోట్లకు రూపొందించారు. సోమవారం జరిగిన వార్షిక బడ్జెట్ సమావేశంలో అంచనా ఆదాయం, అంచనా వ్యయాన్ని ఆమోదించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ అధ్యక్షతన జరిగిన సమావేశానికి అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్, ట్రైనీ కలెక్టర్ లెనిన్‌వి టొప్పోలు హాజరయ్యారు. 20222–23 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ సవరణ ఆదాయ వ్యయాలతో పాటు, 2023–24 ఆర్థిక సంవత్సరం అంచనా ఆదాయ, వ్యయాలను ఆమోదించారు.

అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

పట్టణంలో నిర్మిస్తున్న వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌ను వెంటనే పూర్తి చేసి ప్రారంభించాలని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ సూచించారు. సెంట్రల్ లైటింగ్, వైకుంఠ ధామ పనులను పూర్తి చేయాలన్నారు. రూ.40 లక్షలున్న ఇంటి పన్ను వసూళ్లను పట్టణంలో ఇప్పటికే రూ. కోటి మార్కుకు చేర్చారని, మరో రూ. 50 లక్షలు వసూలు కావడంపై అభినందించారు. ట్రేడ్ లైసెన్స్‌ల పన్నులు పెరగడంపై మున్సిపల్ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఈ సందర్భంగా వెజ్, నాన్‌వెజ్ మార్కెట్‌తో పాటు, సెంట్రల్ లైటింగ్ పనులను ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. వైస్ చైర్‌పర్సన్ ఇప్పనపల్లి విజయలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్, మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, ఏఈ రాజేశం, నరేందర్, రవీందర్, అంజయ్య, శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌దే అధికారం

సైదాపూర్: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. వచ్చే నెల 2న హుస్నాబాద్‌లో రేవంత్‌రెడ్డి పాదయాత్ర విజయవంతం కోసం మండల కేంద్రంలో సోమవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉన్న పథకాలే అమలవుతున్నాయని, పేదలకు లబ్ధి జరగలేదన్నారు. రెండుసార్లు గెలిచిన ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ నియోజకవర్గ అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదన్నారు. నియోజకవర్గంలో రేవంత్ రెడ్డి పాదయాత్ర తర్వాత తాను గ్రామగ్రామాన పర్యటించనున్నట్లు తెలిపారు. మండలం నుంచి వంద వాహనాల్లో కార్యకర్తలు హుస్నాబాద్‌కు తరలివచ్చి, రేవంత్‌రెడ్డి పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్ రావు, మాజీ వైస్ ఎంపీపీ కొత్త మల్లారెడ్డి, దుద్దెనపల్లి ఎంపీటీసీ చాడ చైతన్య కొండాల్ రెడ్డి, మాజీ సర్పంచులు రాఘవులు, పోగు రమేశ్, దొంత సుధాకర్, మాజీ ఎంపీటీసీలు మిట్టపెల్లి కిష్టయ్య, మండల కొమురయ్య, పర్కాల రమేశ్, రాజిరెడ్డి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

రేషన్ కార్డుతో సంబంధం లేకుండా దళితబంధు ఇవ్వాలి

హుజూరాబాద్ : రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ దళితబంధు ఇవ్వాలని దళితబంధు సమన్వయ కమిటీ చైర్మన్ , న్యాయవాది కొత్తూరి రమేశ్ కోరారు. సోమవారం హుజూరాబాద్ మున్సిపల్ కార్యాయల ఆవరణలో దళితబంధు రాని బాధితులతో అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో రేషన్ కార్డు లేకుండా దాదాపు 500 మందికి పైగా ఉన్నారన్నారు. ప్రభుత్వం ఎనమిది సంవత్సరాలుగా రేషన్ కార్డులు మంజూరు చేయనందున వీరికి రేషన్ కార్డులు రాలేదని ఆయన ఆరోపించారు. అడిషనల్ కలెక్టర్ దరఖాస్తులు పరిశీలించినట్లు తెలిపారు. రేషన్ కార్డు లేకున్నా దళిత బంధు పథకం అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ముద్దా మల్ల విజయ్, ముప్పు భిక్షపతి, ఒరేమ్, రవికుమార్, పర్లపల్లి శ్రీనివాస్, రాజేశ్, జమదగ్ని, శ్రీనివాస్, పర్లపెల్లి వెంకటేశ్, రాజశేఖర్, దాసారపు సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

శంకరపట్నం : మండలంలో పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. తాడికల్, వంకాయగూడెం, కేశవపట్నం, మొలంగూర్ గ్రామాల్లో వేకువజామున పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సంజీవ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

పాఠశాలల్లో మానిటరింగ్ చేయాలి

రామడుగు : మండలంలోని అన్ని పాఠశాలల్లో మానిటరింగ్ విధానం పాటించాలని మండల విద్యాధికారి వేణుకుమార్ సూచించారు. వెలిచాల సరస్వతి పాఠశాలలో సోమవారం సీసీఈ రికార్డులను మానిటరింగ్ సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో రికార్డులను ఎంఈవో తనిఖీ చేశారు. కార్యక్రమంలో టీం సభ్యులు కమల, శ్రీనివాస్, పవన్ కుమార్, పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, కో కరస్పాండెంట్ సత్యం, ఉపాధ్యాయులు. తదితరులు పాల్గొన్నారు.

3 లోపు దరఖాస్తుల స్వీకరణ

శంకరపట్నం: మినిడెయిరీ యూనిట్ల కోసం మార్చి 3 లోపు ఎస్సీ అభ్యర్థులు గ్రామ పంచాయితీల్లో దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో బషీరోద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన అభ్యర్థులకు మినీ డెయిరీ యూనిట్లు అందించనున్నట్లు పేర్కొన్నారు.

భూమిపూజ

మానకొండూర్ రూరల్ : మండలంలోని వేగురుపల్లిలో సోమవారం గ్రామస్తుల ఆధ్వర్యంలో బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ చేశారు. వచ్చేనెల 13 నుంచి 18 వరకు భూమహాలక్ష్మి, బొడ్రాయి గద్దెనిర్మాణం, విగ్రహప్రతిష్ఠాపన తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, అభిలాష్, ఉపసర్పంచ్ మండల మల్లారెడ్డి, లక్ష్మణ్, మల్లేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.

బహుమతుల ప్రదానం

చిగురుమామిడి: మండలంలోని సుందరగిరిలో 20 రోజులుగా నిర్వహించిన నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీల్లో సుందరగిరికి చెందిన రెండు జట్లు విన్నర్, రన్నర్‌గా నిలిచాయి. సోమవారం ఈ రెండు జట్లకు హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ రామోజు రజిత-కృష్ణమాచారి కప్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయన్నారు. సర్పంచ్ శ్రీ మూర్తి రమేశ్, ఉపసర్పంచ్ జంగ శ్రీని వాస్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కృష్ణమాచారి, సింగిల్‌విండో డైరెక్టర్ తిరుపతి నిర్వాహకులు అనిల్, సాయి, తిరుపతి పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి

గన్నేరువరం: లబ్ధిదారులకు రేషన్ బియ్యం అందేలా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ బాప్‌సింగ్‌కు గ్రామస్తులు, లబ్ధిదారులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని లబ్ధిదారులకు ప్రతినెలా సుమారు 16 క్వింటాళ్ల రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుందని, సక్రమంగా పంపిణీ జరగకపోవడంతో అవస్థలు పడుతున్నారన్నారు. ఈ నెలకు సంబంధించిన రేషన్ బియ్యం పంపిణీ చేయలేదన్నారు. గ్రామంలో రేషన్ డీలర్ లేకపోవడంతో సమీప గ్రామ పంచాయతీ డీలర్‌కు బాధ్యతలు అప్పగించారని తెలిపారు.

రేపు పార్టీ కార్యాలయం ప్రారంభం

చొప్పదండి: నియోజకవర్గ కేంద్రంలో మార్చి 1న వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ కార్యాలయం ప్రారంభించనున్నట్లు పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తడగొండ సత్యరాజ్ వర్మ తెలిపారు. ఉదయం అంబేద్కర్ విగ్రహం నుంచి మార్కెట్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పార్టీ కార్యాలయం ప్రారంభించనున్నట్లు చెప్పారు. పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంట గాదె స్రవంతి, పెంచాల వెంకటేశ్, జి. శ్రీనివాస్, తదితరులున్నారు.

షర్మిలపై అక్రమ కేసులు ఎత్తివేయాలి



వినతిపత్రం అందజేస్తున్న సత్యరాజ్ వర్మ

గంగాధర: వైఎస్సార్‌సీపీ అధ్యక్షురాలు షర్మిలపై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి తడగొండ సత్యరాజ్ వర్మ సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయకులు అవినీతిపై ప్రశ్నిస్తే ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తుందన్నారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి చొప్పదండిలో మార్చి 1న పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ భూమి ఆక్రమిస్తే చర్యలు

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని 629 సర్వే నెంబర్‌లో వెలుమ సంఘం భవనం నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించగా ఆ భూమి ఆక్రమణకు గురైనందున సమాచారం మేరకు తహసీల్దార్ రాజేశ్వరి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ భూమిలో పాక వేసుకొని ఉన్న బుద్దం చంద్రయ్యతో మాట్లాడారు. ప్రభుత్వం కేటాయించినట్లుగా పట్టా కాని ప్రతాలు కానీ ఉంటే చూపించాలన్నారు. అతడు ఎలాంటి పట్టాలేదని తెలుపడంతో వెళ్లిపోవాల్సిందిగా ఆదేశించారు. ఇక్కడ ఆర్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు

నట్టల నివారణ మందు పంపిణీ

శంకరపట్నం: మండలంలోని ఎరడపల్లి, కాచాపూర్, గద్దపాక గ్రామాల్లో సోమవారం గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేసినట్లు పశు వైద్యాధికారి మాధవరావు తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి భాగ్యలక్ష్మి, సిబ్బంది, గొర్రెల కాపరులు, తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

రామడుగు: గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలని మండల వైద్యాధికారి రమేశ్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం గర్భిణులకు పౌష్టికాహారం అందజేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి రూ.10 వేలు అందజేత

మానకొండూర్: మండలంలోని నిజాయితీ గూడెం గ్రామానికి చెందిన పనస అక్షయ్‌కుమార్ ప్రభుత్వ రామగుండంలో మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించడం పట్ల సర్పంచ్ బోళ్ల మురళి విద్యార్థినని అభినందించారు. అనంతరం విద్యార్థి పుస్తకాల కోసం రూ.10 వేల నగదును విద్యార్థికి అందజేశారు. భవిష్యత్తులో వైద్యవృత్తిలో రాణించి ప్రజలకు సేవలందించాలన్నారు.

నిరుపేద కుటుంబాలకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



లబ్ధిదారులతో ఎమ్మెల్యే రవిశంకర్

గంగాధర : నిరుపేద కుటుంబాలకు అండగా ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. సోమవారం మండలంలోని ఆచంపల్లి గ్రామానికి చెందిన ఆరుగురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను బూర్గుపల్లిలోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆడబిడ్డ పెళ్లికి నిరుపేద కుటుంబాలకు భారం కాకూడదనే ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ దోర్నాల హన్మంత రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు నారాయణపూర్‌కు చెరువుకు ఎల్లంపల్లి నీరు

గంగాధర: మండలంలోని నారాయణపూర్ చెరువుకు మంగళవారం ఎల్లంపల్లి ప్రాజెక్టు నీటిని పంపింగ్ ద్వారా తరలించనున్నట్లు ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. గత వానాకాలంలో నారాయణపూర్ చెరువుకు గండి పడగా నిధులు మంజూరు చేయించి ఇటీవల మరమ్మతు పనులు పూర్తి చేయించినట్లు తెలిపారు. మండలంతో పాటు ఇతర ప్రాంతాల రైతుల సాగునీటి సమస్యను పరిష్కరించేందుకు మంగళవారం మధ్యాహ్నం ఎల్లంపల్లి ప్రాజక్టు నుంచి నీటిని తరలించడానికి మోటర్లు ఆన్ చేస్తారన్నారు.

సాయిబాబా ఆలయానికి రూ. 4 లక్షల విరాళం



విరాళం అందిస్తున్న హరికిషన్

చొప్పదండి: మండల కేంద్రంలో నిర్మిస్తున్న సాయిబాబా ఆలయానికి సోమవారం అమెరికాలో స్థిరపడిన ఎన్ఆర్ఐ ఇప్పనపల్లి హరికిషన్, డాక్టర్ శాంతి దంపతులు రూ. 4 లక్షల విరాళంగా అందించారు. ఆలయ ట్రస్టు నిర్వాహకులకు విరాళాన్ని అందజేశారు. మార్చి 6 నుంచి 9 వరకు ఆలయంలో విగ్రహప్రతిష్ఠాపన ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శోభాయాత్ర, హోమ యజ్ఞం, చండీయాగం, ప్రతిష్ఠాపన కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులు పెద్దసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఇప్పనపల్లి సాంబయ్య, విజయలక్ష్మి, దండె లింగయ్య, దూస రాము, తదితరులు పాల్గొన్నారు.

సమ్మాన్ నిధిని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్



దృశ్య వీక్షణ పరిశీలిస్తున్న ప్రజా ప్రతినిధులు

మానకొండూర్: ప్రధాన మంత్రి సమ్మాన్ నిధి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్ అన్నారు. మండలంలోని కొండపల్కలలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి దృశ్య వీక్షణ కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు ఉత్పత్తి దారుల సంఘం, సంఘాల ప్రాముఖ్యత, గురించి రైతులకు వివరించారు. కేవీకే శాస్త్రవేత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పంటలకు వచ్చే చీడ పీడలను సమర్థవంతంగా నివారించి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రావన్, సర్పంచ్ నల్ల వంశీధర్ రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కడారి ప్రభాకర్, పీపీవో డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



బహుమతులు అందుకున్న విద్యార్థులు

జమ్మికుంట: జిల్లాకేంద్రంలోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో జమ్మికుంట విద్యార్థులు గోల్డ్‌మెడల్స్ సాధించారు. జమ్మికుంట డ్రాగన్ మార్షల్ ఆర్ట్స్ ఆఫ్ ఇండియా స్కూల్ విద్యార్థులు కటాస్ విభాగంలో చిట్టిమల్ల విధాన్ షణ్ముఖ, గుజ్జుల కార్తికేయ, దాట్ల ఆదిత్య ప్రథమ స్థానంలో పతకాలు సాధించారు. మడికొండ విశ్వంత్‌రావు స్పారింగ్‌లో గోల్డ్‌మెడల్, కటాస్‌లో సిల్వర్‌మెడల్ సాధించారు. ఈ సందర్భంగా కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు, కరాటే శిక్షకుడు యాదయ్య చేతుల మీదుగా విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పట్టణంలో పలువురు క్రీడాకారులు అభినందించారు.

బ్రహ్మోత్సవాలకు ఆలయం ముస్తాబు



రామడుగు : మండలంలోని వెలిచాలలో లక్ష్మీ నర్సింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. మార్చి 2 నుంచి 7వ వరకు వేడుకలను నిర్వహించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ వీర్ల ప్రభాకర్‌రావు తెలిపారు. మార్చి 2న, విశ్వక్సేనారాధన, పుణ్యహావచనం, రక్షాబంధనం, మార్చి 3న ధ్వజారోహణం, కల్యాణం, నిత్య హోమం, 4న నిత్యహోమం, 5న ఉత్సవమూర్తులకు వసంతోత్సవం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు తెలిపారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

హుజూరాబాద్ : హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లిలో కంటి వెలుగు కేంద్రాన్ని సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ గరీమా అగర్వాల్ తనిఖీ చేశారు. అనంతరం ఆమె లబ్ధిదారులతో మాట్లాడారు. కంటివెలుగులో కార్యక్రమంలో భాగంగా అవసరమైన వారికి కళ్లద్దాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో హరిసింగ్, హుజూరాబాద్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ చందు, వైద్యాధికారి షబానా, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఆప్తాల్మిక్ అధికారులు రఘోత్తంరెడ్డి, జలేందర్, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్, సదానందం పాల్గొన్నారు.

చొప్పదండి: పట్టణంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ కోరారు. ఎనిమిదో వార్డు పరిధిలో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ రాజన్న ప్రణీతతో కలిసి ఆమె కళ్లద్దాలను పంపిణీ చేశారు. వార్డు అధికారి మహేశ్, రవి, కనుకయ్య, అనిల్, సతీశ్, రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

చర్మకారుల సొసైటీ సంఘం అధ్యక్షుడిగా రాజారాం

జమ్మికుంట : జమ్మికుంట మండలంలోని చర్మకారుల సొసైటీ సంఘం అధ్యక్షుడిగా రామంచ రాజారాం ఎన్నికయ్యారు. సోమవారం పట్టణంలో సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించిన అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రామంచ రాజారాం, ప్రధాన కార్యదర్శిగా రాసపల్లి మనేష్, సంయుక్త కార్యదర్శిగాద ఇమ్మడి రాజు, ఉపాధ్యక్షుడుగా మోతెస్వామి, శనిగరపు సంపత్, మారపల్లి ఎమేల, ఈదునూరి సరోజన, ఆర్గనైజర్‌గా జన్నె కొండయ్య, కోశాధికారిగా చిట్యాల మొగిలి, సలహాదారుడిగా మారపల్లి పోశెట్టి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.